# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# జగిత్యాల

శనివారం 25 నవంబర్ 2023
SATURDAY, NOVEMBER 25, 2023

JAGTIAL

పేజీలు : 12
PAGES




గోదావరిఖని ప్రజాశీర్వాద సభకు హాజరైన అశేషజనవాహిని, (ఇన్‌సెట్లో) ప్రజకుల అభివాదం చేస్తున్న బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్, రామగుండం అభ్యర్థి కోరుకంటి చందర్

# సింగరేణి.. అన్నం పెట్టిన తల్లి

..2లో

సింగరేణి అంటే తెలంగాణకు అన్నం పెట్టిన తల్లి అని, మన కొంగుబంగారమని బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ అభివర్ణించారు. సంస్థను కాపాడుకోవడంతోపాటు మరింత విస్తరించుకునే విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడేదిలేదని స్పష్టం చేశారు. కార్మికుల శ్రేయస్సు, సింగరేణి బతుకుదెరువును మరింత ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. గోదావరిఖనిలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో శుక్రవారం నిర్వహించిన రామగుండం నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభకు ఆయన హాజరయ్యారు. ఉమ్మడి రాష్ట్రంలో అనుభవించిన కష్టాలు, ఈ ప్రాంతానికి జరిగిన అన్యాయం, సింగరేణిని కాంగ్రెస్ ముంచిన తీరు.. స్వరాష్ట్రంలో సాధించిన విజయాలు, సింగరేణి సంస్థను ఆదుకున్న తీరును వివరించారు. ఉద్యమ సమయంలోనే ఈ ప్రాంత సమస్యలన్నింటినీ గుర్తించామని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకున్నామని చెప్పారు. ₹600 కోట్ల మారటోరియంలో ఉండి మునగడానికి సిద్ధంగా ఉన్న సింగరేణిని కాపాడుకున్నామని, ₹2,200 కోట్ల లాభాల్లోకి తీసుకొచ్చామని గుర్తు చేశారు. ఇతర మైనింగ్స్ అన్నీ సింగరేణికి అప్పగిస్తామని, కార్మికులు ఇచ్చే పెర్క్స్‌టాక్స్ మాఫీ చేస్తామని హామీ ఇచ్చారు.

*- కరీంనగర్, నవంబర్ 24 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

- తెలంగాణ మన కొంగు బంగారం
- సింగరేణిని ముంచింది.. తెలంగాణను వంచించింది కాంగ్రెస్సే
- నష్టాల్లో ఉన్న సంస్థను లాభాల బాట పట్టించినం
- డిపెండెంట్ ఉద్యోగాలను పునరుద్ధరించుకున్నం
- చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కార్మికులకు 32 శాతం లాభాల వాటా ఇస్తున్నం
- రాష్ట్రంలోని ఇతర మైనింగ్స్ అన్నీ సింగరేణికే అప్పగిస్తం
- కార్మికులకు పెర్క్స్‌పన్ను మినహాయింపు చేస్త
- చందర్‌ను గెలిపిస్తే గొప్ప పారిశ్రామిక వాడగా అభివృద్ధి చేస్త
- రామగుండం ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్

## ఆపద మొక్కులోళ్లను నమ్మొద్దు



వెల్గటూర్: ముత్తునూర్‌లో ప్రజలతో కలిసి నృత్యం వేస్తున్న మంత్రి కొప్పుల

- ఓట్ల కోసం అంగీలు చింపుకొని వస్తరు
- వ్యక్తి కాదు.. అభివృద్ధి, సంక్షేమం ముఖ్యం
- కాంగ్రెస్‌వన్నీ దొంగ హామీలు.. ఝూటా మాటలు
- నమ్మితే గోసపడుతరు
- ప్రజా ఆశీర్వాద యాత్రలో ధర్మపురి అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్

..12లో

## ప్రతిపక్షాలతో కష్టాలే

..12లో



కుర్మపల్లెలో వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఎం సంజయ్‌కుమార్

- కాంగ్రెస్, బీజేపీలతో ప్రయోజనం శూన్యం
- వాళ్లవన్నీ ఫేక్ హామీలు.. ఏ ఒక్కటీ చేయ్యరు
- జగిత్యాల అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

# మీ దరిద్రపు పాలన మాకద్దు

- నాడు ఎన్ని కష్టాలు పెట్టారో మేం మరిచిపోలే
- యాభై ఏండ్లు పాలించి చేసింది గుండు సున్నా
- కరెంట్ కాటకలుపుతరు.. బతుకులు ఆగం చేస్తరు
- మూడు గంటలతో ఏం పంట పండించుకోమంటవ్
- 24 గంటలు ఉండంగ.. మీరేచ్చిది ఎందుకు..?
- తెలివి ఉన్నోడు ఎవడన్నా.. 10హెచ్‌పీ మోటర్ పెట్టుకుంటడా..?
- ఒక్కో రైతు లక్ష రూపాయలు ఎక్కన్నుంచి తెమ్మంటరు
- మా బతుకు మమ్ముల బతుకనియ్యండి.. మా తెరువు రావద్దు
- స్పష్టం చేస్తున్న రైతులోకం

‘కాంగ్రెసోళ్లది ఏనాడైనా ఎవుసం చేసినా ముఖమేనా.. నాగలి పట్టిన్రా.. ఇత్తులు ఏసిన్రా.. ఎన్నడైనా రైతుల బాధలు తెలుసుకున్నరా.. మా కష్టాలు, కన్నీళ్లు పట్టించుకున్నరా.. అప్పుల పాలై సచ్చిపోతున్నా పట్టించుకోకపోతిరి? ఇప్పుడు ఎన్నికలున్నయని మళ్లీ వస్తున్నరు. నోటికి ఏదొస్తే అది ఈజీగా మాట్లాడుతున్రు. మూడు గంటల కరెంట్ చాలంటున్రు. ఎట్ల సరిపోతదని మేం అడిగితే మళ్లీ 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలంటున్రు? ఎట్లా పెట్టుకుంటం. లచ్చ రూపాయలు ఎక్కన్నుంచి తెస్తం?’ అని జిల్లా రైతులు ఆగ్రహిస్తున్నరు. ఎన్నికల వేళ కాంగ్రెస్ నాయకులు చెబుతున్న మాయమాటలపై మండిపడుతున్నారు. నాడు అరిగోస పెట్టారని, అప్పటి బాధలు ఇంకా మరిచిపోలేదని గుర్తు చేస్తున్నారు. మళ్లీ తమ జీవితాలతో ఆడుకోవద్దని, ఈ ఎన్నికల్లో మీ పార్టీని తీసి బంగాళాఖాతంలో వేస్తామని హెచ్చరిస్తున్నారు. పదేండ్ల నుంచి తమను కంటికి రెప్పలా కాపాడుతున్న కేసీఆర్‌ను మళ్లీ గెలిపించుకుంటామని స్పష్టం చేస్తున్నారు.

**- జగిత్యాల, నవంబర్ 24(నమస్తే తెలంగాణ)**

..4,5లో

### కాంగ్రెస్ వచ్చేది లేదు.. సచ్చేది లేదు



గతంల రికార్డులు మార్చాలన్నా, రికార్డులలోకి పేరు ఎక్కాలన్నా చాలా ఇబ్బంది పడేది. పట్వారీ, ఆర్ఐ విచారించి, అధికారులు పరిశీలించి రికార్డులకు ఎక్కియాలంటే చాలా కాలమయ్యేది. ఆఫీసుల చుట్టూ తిరిగీ తిరిగి చెప్పులరిగేవి. ధరణి వల్ల భూముల కొనుగోలు, అమ్మకాలతో పాటు వెంటనే రికార్డుల్లోకి యజమాని పేరు వెంటనే ఎక్కుతుంది. ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ డాకుమెంట్ ద్వారా రికార్డులు తయారు కావడం వల్ల తప్పుడు పనులు చేసే అవకాశం లేదు. రైతులను మోసం చేసే పరిస్థితి రాదు. కబ్జాలు, పట్టాదారులు అనే సమస్య లేకుండా భూ యజమాని పేరు పట్టాదారుడిగా రికార్డులోకి వెళ్తుంది. పాత పద్ధతిలో రెవెన్యూ వ్యవస్థను తీసుకొస్తే, మళ్లీ పాత రోజులే వస్తయి. మనం రెవెన్యూ పరంగా మరో పదేళ్లు వెనక్కి వెళ్లాల్సి వస్తుంది. ధరణి ఎత్తేస్తే రైతుబంధు రద్దయితది. కాంగ్రెస్ సచ్చేది లేదు.. వచ్చేదు లేదు గానీ, మా రైతుల జీవితాలను ఆగం చేసెటట్టు కనిపిస్తంది. అందుకే అందూ అప్రమత్తంగా ఉండాలె. కేసీఆర్‌కు అండగా ఉండాలె. మూడోసారి సీఎంను చేసుకోవాలె. అనవసరంగా ఆగం కావద్దు.

**- సుభాష్‌రెడ్డి, రైతు, అంతర్గాం(జగిత్యాల టౌన్ )**

### ఎద్దెవుసం తెల్వనోడు పాలన చేస్తడా..?

కాంగ్రెస్ పాలనే దరిద్రం. యాభై ఏండ్లకు పైగా అధికారంలో ఉన్నా చేసిందేమీ లేదు. నాడు అన్నదాతను గోస పెట్టింది. కరెంట్ సక్కగియ్యలె. నీళ్లియ్యలె. కండ్ల ముందే పంటలు ఎండుతున్నా పట్టించుకోలె. ఆఖరుకు రైతు అప్పుల బాధతో సచ్చిపోయినా పట్టించుకోలె. ఇప్పుడు మళ్లీ మాయమాటలు చెబుతూ వస్తున్నది. అధికారంలోకి వచ్చేది లేదు.. సచ్చేది లేదు గానీ, ఝూటా మాటలతో పరేషాన్ చేస్తున్నది. అన్నదాతల జీవితాల్లో నిప్పులు పోయాలని చూస్తున్నది. 24 గంటలు మంచిగున్న కరెంట్‌ను తీసేసి 3 గంటలు ఇస్తదట. అట్లయితే మళ్లీ పాతరోజులే మళ్లత్తయ్. మోటర్లకు మీటర్లు కూడా వస్తయి. మా బతుకులు ఆగమైతయి. ఆ పార్టీ నాయకుల మాటలు నమ్మనే నమ్మం. ఆ పార్టీకి ఓట్లతో బుద్ధి చెబుతం. ఎవుసాన్ని పండుగలా మార్చి, తమ గోస తీర్చిన కేసీఆర్‌ను మళ్లోసారి గెలిపించుకుంటం.



**- ఏనుగు మహిపాల్‌రెడ్డి, రైతు (ఇబ్రహీంపట్నం)**